## ఫారము నెం 1

[See rule 16(3)]

## రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA), రాజమహేంద్రవరం.

**(కొవ్వూరు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన – అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.)**

**ఆర్. సి.నెం: 105/2023/RUDA** **తేది :21/03/2023**

ఆంధ్ర ప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ యాక్ట్ 2016 లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్-2018 లోని రూల్ 16, సబ్-రూలు (3) క్రింద జారీచేయబడిన నోటీసు.

1. రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా) పరిధిలోని కొవ్వూరు మున్సిపాలిటీ యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ను రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ(రుడా) దిగువ కనిబర్చిన షెడ్యూలులోని విస్తీర్ణమునకు తయారు చేసే ఈ నోటీసు జతపరుస్తూ ఆంధ్ర ప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్-2018 లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.
2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మరియు రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA) కార్యాలయములో మరియు కొవ్వూరు మున్సిపాలిటీ కార్యాలయములో మరియు శ్రీయుత రెవెన్యూ డివిజనల్ కార్యాలయం కొవ్వూరు మరియు శ్రీయుత కొవ్వూరు మండల తహసీల్దార్ కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపు ను ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించ వచ్చును. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును అన్ని పనిదినములలో కార్యాలయపు పనివేళలలో 30 రోజుల వరకు అనగా 23-03-2023 నుండి21-04-2023 వరకు పరిశీలనార్ధము ఉంచడమైనది. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును RUDA వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చును (వెబ్ సైట్ వివరములు http://ruda.ap.gov.in)
3. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రతిపాదనల యందు ఆసక్తి గలవారు ఎవరైననూ, తమ **అభ్యంతరాలను మరియు సూచనలను** శ్రీయుత ఉపాధ్యక్షులు, రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ(రుడా), రాజమహేంద్రవరం వారికి లేదా శ్రీయుత కమీషనర్ కొవ్వూరు మున్సిపాలిటీ వారికి వ్రాతపూర్వకంగా గాని, ఈ-మెయిల్ (vcruda2021@gmail.com (or) kvurcmnr@gmail.com) ద్వారా గాని 30 రోజులలోగా (అనగా తేది21-04-2023 లోపు) పంపవచ్చును.

**షెడ్యూలు :**

జి.ఐ.ఎస్. ఆధారిత డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను, కొవ్వూరు మున్సిపాలిటీ.

I). ప్రస్తుత భూవినియోగ మ్యాపు (Map – 1).

II). ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు (Map – 2).

**ప్లానింగ్ ఏరియా సరిహద్దులు :**

| | |
|---|---|
| తూర్పు | - గోదావరి రివర్. |
| పడమర | - పశివేదల రెవిన్యూ విలేజ్ (కొంత భాగం), చాగల్లు రెవిన్యూ విలేజ్ (కొంత భాగం ), దొమ్మేరు రెవిన్యూ విలేజ్ (కొంత బాగం) |
| ఉత్తరము | - అరికిరేవుల రెవిన్యూ విలేజ్ (కొంత భాగం) |
| దక్షిణము | - వాడపల్లి రెవిన్యూ విలేజ్ (కొంత భాగం ), తోగుమ్మిరెవిన్యూ విలేజ్ (కొంత భాగం), వేములూరు రెవిన్యూ విలేజ్ (కొంత భాగం). |

తేది: 21.03.2023.

స్థలము : రాజమహేంద్రవరం

Sd/- కె.దినేష్ కుమార్, I.A.S.
ఉపాధ్యక్షులు,
రుడా, రాజమహేంద్రవరం

//t.c.f.b.o//

ప్లానింగ్ ఆఫీసర్
రుడా, రాజమహేంద్రవరం